మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం సురభి గ్రామంలో వైయస్సార్ సీపీ కార్యకర్తలపై రాళ్లు రువ్విన టీడీపీ గుండాలు... వైయస్సార్ సీపీ కార్యకర్తలకు గాయాలు...







పులివెందుల నామినేషన్ కేంద్రం వద్ద దాడి.. టీడీపీ మూకల దాడిలో మాలిక్‌కు గాయాలు

## పచ్చమూక రౌడీయిజం..

# కొనసాగిన గూండారాజ్

## పంచాయతీ ఎన్నికల్లోనూ టీడీపీ అరాచకాలు

## నామినేషన్ వేసేందుకు కూడా స్వేచ్ఛ లేదు



కమలాపురం మండలం పాచికలపాడు నామినేషన్ కేంద్రం వద్ద వైయస్ఆర్‌సీపీ నాయకుడు సమ్మటూరు ప్రసాద్‌రెడ్డిపై దాడి.. రక్తగాయాలతో ఆస్పత్రికి తరలింపు

- పోలీసులు, పచ్చ గూండాలు కుమ్మక్కు
- వైయస్సార్‌సీపీ నేతలపై దాడులు, దౌర్జన్యాలు
- రాష్ట్ర వ్యాప్తంగా పేట్రేగిపోతున్న టీడీపీ కాలకేయులు
- వేములలో రాళ్ల దాడి.. మాలిక్, గంగులయ్య, బ్రహ్మారెడ్డికి తీవ్ర గాయాలు
- భద్రంపల్లిలో మహిళా అభ్యర్థి ఉమాదేవిపై దాడి.. చేతికి తీవ్ర గాయం
- క్రోసూరులో మహిళలపై విరిగిన లాఠీలు..
- సురభిలో రాళ్ల వర్షం.. చక్రాయపేటలో పెట్రోల్ బాంబులు, సీసాలతో దాడులు
- పాచులపాడులో వైయస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిపై కర్రలతో దాడి
- రాయలపేటలో అధికారి చేతికి అందేలోపే హేమచంద్ర నామినేషన్ చించివేత
- నననకోట నుంచి సుంకేసుల దాకా.. అభ్యర్థుల చేతుల్లోంచి పత్రాలు లాక్కొని చించేశారు
- వేంపల్లిలో షబ్బీర్‌కు ముళ్లకంచె.. బీటెక్ రవి అనుచరులకు మాత్రం స్వేచ్ఛ
- రొంపిచర్లలో నామినేషన్ కేంద్రానికి తాళం.. వస్తే కేసులు పెడతామని ఎస్ఐ బెదిరింపులు



పల్నాడు జిల్లాలో నామినేషన్ల వేళ ఉద్రిక్తత.. నాగవరంలో వైయస్సార్ సీపీ నాయకులపై పోలీసుల లాఠీఛార్జ్, పలువురు మహిళలకు గాయాలు



అలవలపాడు క్లస్టర్ పరిధిలో వైయస్సార్ సీపీ సానుభూతిపరులు అభ్యర్థులను అడ్డుకుంటున్న పోలీసులు, టీడీపీ గుండాలు, కింద పడిపోయిన మహిళ

> దాడులు, దౌర్జన్యాలు, అడ్డగింతలు, నామినేషన్లు లాక్కోవడం, చించేయడం, పోలీసులే దగ్గరుండి పచ్చమూకలకు సహకరించడం.. స్థానిక ఎన్నికలతో పాటు పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే పంథా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ దాష్టీకాలు అన్నీ ఇన్నీ కావు. యథేచ్ఛగా అడ్డగోలుగా దారుణకాండ కొనసాగిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా చెలరేగిపోతున్నా పోలీసులు, ఎస్ఈసీకి కనిపించడం లేదు. వైయస్సార్‌సీపీ శ్రేణులు కనీసం నామినేషన్లు వేసే స్వేచ్ఛను కూడా హరిస్తున్నారు. తలలు పగిలేలా కొడుతూ, దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారుస్తున్నారు.

- మిగతా 2-4 పేజీల్లో..